
మే, 2017
100 పేజీలు
₹30/- :: US $ 7


విలువున్న పత్రిక - విలువైన పత్రిక

# రచన


ఇంటింటి పత్రిక

'రచన'కు 25.5 ఏళ్లు!




నెలనెలా అద్దెకోసం నువ్వింక
రాఖర్లేదు సేటూ... ఈ
ఎపార్టుమెంటును మేం
దత్తత తీసేస్కున్నాం!!
జయదేవ్

# జయదేవ్ కార్టూన్లు


అప్పుడు!
ఇప్పుడు
జయదేవ్

సాదా సీదాగా రజతోత్సవ సంవత్సరం దాటిపోదాం అనుకున్నా, ఓ ఆత్మీయ మిత్రుడి పట్టుదల కారణంగా రజతోత్సవ సంచికకు శ్రీకారం చుట్టక తప్పలేదు. ఒకసారి అంకురార్పణ జరిగిన తర్వాత ఆలోచనల పరిధి పెరిగి ఆ ప్రయత్నం వటుడింతై అన్న చందాన విస్తృతమైపోతోంది.

కేవలం కొన్ని ప్రముఖ రచనలను గుదిగుచ్చి తయారు చేయడం ఇలాంటి సందర్భాలలో పరిపాటి. అలా కాకుండా పాతికేళ్ల 'రచన' ప్రస్థానాన్ని సవివరంగా అవలోకనం చేయాలన్నది మా అభిలాష!

✪ ✪ ✪

ఈ పాతికేళ్లలో 'రచన'ను సుసంపన్నం చేసిన వారెందరెందరో ...... వారందర్నీ సూచనామాత్రంగానైనా పేరు పేరునా తలచుకోవడం మా విధి, విద్యుక్తధర్మం!




ఈ సంపుటిలో గత పాతికేళ్లలో అందించిన శీర్షికల నమూనాలు; కొన్ని విలక్షణ రచనలు; కథలు; కార్టూన్లు; రంగుల బొమ్మలు; మరింకెన్నెన్నో విశేషాలు దర్శనమిస్తాయి. ఏతావాతా 294 సంచిక (1,224 రంగుల పేజీలతో కలిపి మొత్తం 30,440 పేజీలు)లలో ప్రచురింపబడిన రచనా సంపదను కేవలం 1200 వందల పేజీలలో చూపించ బూనడం అసాధ్యమే అయినా కొంతలో కొంతయినా సాధ్యమనిపించేలా చేయగలమనుకుంటున్నాము.

'రచన' ఎందరో నూతన రచయితలతో సహా రచయితలుగా రూపాంతరం చెందిన పాఠకులకు వేదిక అయింది. వారందరూ ఈనాటికీ సాహితీ సేవను కొనసాగిస్తున్నారు. అలాంటి వారి కథలూ తప్పక ఉంటాయి. ప్రత్యేక కారణాల నేపథ్యంలో ఎంపిక చేయబడిన కొందరు ప్రముఖుల కథలు కూడా ఉంటాయి.

ప్రారంభం నుంచీ 'రచన'తో మమేకమై విడదీయరాని అనుబంధమేర్పరచుకున్న ఇద్దరు ప్రముఖ రచయితల విపులమైన విశ్లేషణాత్మక వ్యాసాలు రెండు 'రచన' పాతికేళ్ల ప్రస్థానాన్ని సవివరంగా పరిచయం చేస్తాయి.

అలనాటి సాహితీ దిగ్గజాల సమూహ ఛాయాచిత్రాలు రెండు అదనపు ఆకర్షణ!

శ్రీపాద లాంటి సుప్రసిద్ధులైన కొందరు ప్రముఖ రచయితల అపురూప ఉత్తరాలు మరీ ప్రత్యేకం!

పద్దెనిమిదేళ్ల తర్వాత ఓ ప్రముఖ రచయిత రాసిన సరికొత్త కథ మరో విశేష ఆకర్షణ అయే అవకాశం మెండుగా ఉంది,

ఎవరూ ఊహించలేని ఒక 'విశేష విభాగం' కూడా ఈ సంపుటిలో చోటుచేసుకోగలదనుకుంటున్నాము.

✪ ✪ ✪

స్కూలు పిల్లలు పరీక్షలకు ముందు పాఠాలన్నీ రివిజన్ చేసిన విధంగా పాతికేళ్ల 'రచన' సంచికలన్నింటినీ తీరుబడిగా, జాగ్రత్తగా తిరగేయడం జరిగింది. 2003కి ముందు (స్వంత కంప్యూటర్ లేని కారణంగా) సంచికల నుంచి రజతోత్సవ సంచికకు ఎంపిక చేసిన రచనలను టైప్‌సెట్టింగ్ చేయించే కార్యక్రమం నడుస్తోంది. అలాగే వాటికి సంబంధించిన చిత్రాలను స్కాన్ చేయడం కూడా జరుగుతోంది. సంపుటి తయారీలో జాప్యానికి ఈ పనులు ముఖ్య కారణం.

✪ ✪ ✪

**పునర్నిర్వచించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికి సంపుటి తయారీలో 45% పని పూర్తయింది.**

**ప్రతీ నెలా ఈ శాతం వివరం ప్రకటించగలము.**

**ఏవిధమైన రాజీ పడకుండా వీలైనంత త్వరగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని తయారించి రచనాభిమానులకు అందజేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతోందని మనవి!**

**పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మా వంతు!**

**ఒక పత్రిక రజతోత్సవ సంపుటి ఇలా కూడా ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!**

సంపుటి : 17
సంచిక : 2
మే : 2017

రచన
ఇంటింటిపత్రిక

300

పేజీలు : 100
వెల :
₹ 30/-

ముఖచిత్రం :: అష్టవిధ నాయికలు - 5. ఖండిత :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P; "యద్దనపూడివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ-మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్

## కథ-కమామీషు

సంపాదకీయం 5

'బాపు స్మరణీయం'

పేజీలు : 96 -98

✪ ఖండిత : దేవులపల్లి కృష్ణశాస్త్రి : పఠాభి

**సీరియల్ రచనలు**

గగనానికి ఇలకూ బహుదూరం
- వసుంధర 11

డింకనేష్ - కవన శర్మ 34

జస్టిస్ ఫర్ సేల్ (అమ్మకానికి న్యాయం)
- బీనాదేవి 55

**శీర్షికలు**

పజిలింగ్ పజిల్ - 300 - నిర్వహణ : సుధామ 8

కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 7

సాహితీ వైద్యం - వసుంధర 46

ఫేమిలీ ఆల్బమ్
- మల్లాది వెంకట కృష్ణమూర్తి 63

ఉత్తరరచన 88

**కథలు**

కథాపీఠం కథ ... ఆ రిస్కెందుకు బావగారూ!
- పి.యస్. నారాయణ 27

సర్వెంట్ మెయిడ్.కామ్-2
- పాలెపు బుచ్చిరాజు 43

*సరికొత్త రచయిత కథావాహిని : మంగమ్మత్త కథలు*

సన్నాఫ్ సంస్కారం - ఫాదర్ ఆఫ్ మమకారం
- దీపక్ కుమార్ రెబ్బాప్రగడ 61

*అనువాద కథ ... అద్వైతం*
- ఆంగ్లం : డా॥ పింగళి గోపాల్
- తెలుగు : ఎలక్ట్రాన్ 41

*ఈ నెల ప్రత్యేక బహుమతి పొందిన కథ ...*

పెళ్లిపుస్తకం - శ్రీఉదయిని 77

జేబు చిల్లాయనమః
- పారుపూడి వెంకట సత్యనారాయణ 83

**కార్టూన్లు**

జయదేవ్ 2 :10

**వచ్చే సంచికలో కథకులు**

**మొలుగు కమలాకాంత్ : సింహప్రసాద్ : పి.వి. శేషారత్నం తదితరులు**

ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్‌డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెససరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్‌పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!

**'రచన' కార్యాలయం**
**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

*సంపాదకుడు*
**వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

# సంపాదకీయం

**ఇండియా పోస్టు వారి లీలలు** : ఏప్రిల్ నెల సంచిక పోస్టు చెయ్యడానికి వెళ్లినప్పుడు 'పోయిన నెల మీరు పత్రిక పోస్టు చేశారా?' అనడిగేరు. ప్రతీ నెలా అన్ని వివరాలతో ఒక స్టేట్‌మెంట్ తయారు చేసి ఇస్తుంటాం. అందులో వారి వద్ద ఉండే లెడ్జర్‌లో 'రచన' ఫోలియో నెంబరు కూడా ఉదహరించడం జరుగుతుంది. ఆ లెడ్జర్‌లో వారు పత్రిక ఏ తేదీన పోస్ట్ అయిందీ, ఎంత పోస్టేజీ అతికించిందీ, సర్వీసు ఛార్జెస్ ఎంత వసూలు చేసిందీ లాంటి వివరాలన్నీ నమోదు చేసుకుంటారు. 'ఆ లెడ్జరు తీసి చూడండి తెలుస్తుంది' అని జవాబిస్తే సణుక్కుంటూ అప్పటికి పని అయిందనిపించేరు. ఆ సమయంలో గమనిస్తే అన్ని పత్రికల వారూ కవర్ల మీద రు.1-00 స్టాపులు అతికించినట్లు తెలియవచ్చింది. ఇదివరలోని ఐదు పైసల ఎగస్ట్రా కాస్తా ఇప్పుడు 30 పైసలకు పెరిగిందన్నమాట! ప్రతీ రోజూ కొన్ని కోట్ల సంఖ్యలో పోస్టయ్యే పత్రికలు ప్రతి ఒక్క దానికీ 30 పైసలు చొప్పున లెక్కిస్తే రోజుకి ఇండియా పోస్టు వారికి కొన్ని వందల కోట్ల రూపాయలు అప్పనంగా సమకూరుతున్నాయన్నమాట! పెద్ద పత్రికలకు ఇది నామ మాత్రపు ఖర్చు కావచ్చు ... మామూలుగా అయితే రెండు రూపాయలు పోస్జేజీ... దానికన్నా 30 పైసలు తక్కువే గదా అని వారు స్వాంతన పొందవచ్చు. కానీ సరైన స్టాంపులు అందుబాటులో ఉంచకుండా ఆర్టిఫిషియల్ కొరత సృష్టించి ఎక్కువ డబ్బు దండు కోవడం అన్నది రాక్షసకేళి!

గత రెండు నెలలుగా స్టాంపుల కొరతతో ఈ నెల కొన్ని కవర్లకి 75 పైసలు, మిగత వాటికి రు.1-00 అంటించక తప్పలేదు. ఇది ఇండియా పోస్టు వారి ఆధీకృత లంచం తప్ప మరోటి కాదు. లేదా అనేక రకాల సేవా పన్నులను మనందరం నవరంధ్రాలనూ మూసుకుని చెల్లిస్తున్నాం గదా... అందులో ఇది మరోటి అనుకుని రాజీ పడడం తప్ప మరో మార్గం కనపడడం లేదు.

సామాన్యుడు కేవలం మూలిగే మనిషి! అంతే!

**క్రికెట్ మ్యాచ్‌లు : మన పత్రికలు**

స్వయంగా మైదానంకి వెళ్లి చూడకపోయినా టివి వల్ల అన్ని క్రికెట్ మ్యాచ్‌లూ చూసే అవకాశం ఉందీనాడు.

టి-20 మ్యాచ్‌లు ఫటా ఫట్‌లు. ఇరవై నాలుగు గంటల్లో మరో మ్యాచ్... కొండొకచో ఒక మ్యాచ్ అయిన అరగంటకే మరో మ్యాచ్. ఒక మ్యాచ్‌లోని మజాని ఎంజాయ్ చేసే సమయమే ఉండదు. నిన్న(ఏప్రిల్ 14)టి మ్యాచ్‌లో ఇద్దరు స్పిన్నర్లు హ్యాట్రిక్ నమోదు చేశేరు. నిజంగా రికార్డే!... ఆ ఫీట్‌ని ఆస్వాదిద్దామంటే అడుగడుగునా అడ్డుగా అడ్వర్‌టైజ్‌మెంట్లే! మూడు గంటల మ్యాచ్‌లో ముప్పావు గంట అడ్వర్‌టైజ్‌మెంట్లు చూడక తప్పదు.

వన్‌డే మ్యాచ్‌లు కొంతలో కొంత నయం. ఒక్కో మ్యాచ్‌కి మధ్య కొన్ని రోజుల గడువుంటుంది.

ఇక టెస్ట్ మ్యాచ్‌లు... వాటి మధ్య దూరం బాగా ఉంటుంది. ఆస్వాదించడానికి అనువు. కొన్ని మ్యాచ్‌లు మూడు నాలుగు రోజుల్లో ముగుస్తాయి... నిరాశనే మిగులుస్తాయి.


నిండు ఐదు రోజులూ నడిచే మ్యాచ్‌లు నిజమైన మజానిస్తాయి. మరీ పోటాపోటీగా నడిచి 'డ్రా' అయ్యేవి మరీ మరీ ప్రత్యేకంగా ఉంటాయి. అలాగే -

ఊపిరి తీసుకునే వ్యవధి ఇవ్వకుండా ఉక్కిరిబిక్కిరిచేసే వార పత్రికలు టి-20ల్లా అడ్వర్‌టైజ్‌మెంట్లతో నిండి ఉంటాయి. వారం గడిస్తే క్రితం వారం గురించి మరిచే పోతాం.

మాస పత్రికలు వన్‌డే ల్లాంటివి. కొంతలో కొంత నయం!

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




ఉగాది, సంక్రాంతికి వచ్చే ప్రత్యేక సంచికలు మూడు నాలుగు రోజుల్లో ముగిసే టెస్ట్ మ్యాచ్ ల్లాంటివి.

ఆనాటి 'యువ' దీపావళి, 'ఆంధ్రపత్రిక' ఉగాది సంచికలు నిండు ఐదు రోజులూ సాగే టెస్ట్ మ్యాచ్ మ్యాచ్ ల్లాంటివి. వాటిని ఐదు రోజులు కాదు... నెలల తరబడి తనివితీరా చదువుకుంటూ తాదాత్మ్యం చెందేవాళ్లం.

ఇటీవల కొద్ది సంవత్సరాలుగా 'రచనను ప్రతీ నెలా ఠంచనుగా తీసుకురావడమే ధ్యేయంగా పెట్టుకుని ప్రత్యేక సంచికల జోలికి పోవడం లేదు.

చాలామంది రచనాభిమానులు తరచుగా ప్రత్యేక సంచికలు తేకపోవడం పట్ల కొంత అసంతృప్తి వెలిబుచ్చుతూ వస్తున్నారు.

వన్‌డేలతో సరిపెట్టుకోకుండా ఐదు రోజులూ సాగే టెస్ట్ మ్యాచ్‌లు ఆడాలని మాకూ ఉంది.

అందుకేం చేయాలా అని కొంత కాలంగా ఆలోచిస్తూ వస్తున్నాము. ఇప్పుడిప్పుడే దానికో రూపు లీలామాత్రంగా ఏర్పడుతున్నది. పూర్తి రూపం సంతరించుకున్నాక వివరాలు రచనాభిమానుల ముందుంచగలం.

**చందాదారుల చందాకాలపరిమితి పొడిగింపులు :**
టెస్ట్ మ్యాచ్‌లు ఆడేందుకు సన్నాహకంగా ఈ సంచికలో 90-93 పేజీల్లో చందాకాలపరిమితి పొడిగించుకోవలసిందిగా కొందరు చందాదారుల్ని కోరడం జరిగింది.

ఈ ప్రయత్నానికి మరో ముఖ్యకారణం ఇండియా పోస్టు వారి ఆరదుల్నించి బయటపడడం.

రచనాభిమానులు పాజిటివ్‌గా, సకాలంలో, స్పందించి మాకు చేయూత నివ్వగలరని విశ్వసిస్తున్నాము.

**రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి :**
గత సంచికలో ఈ సంపుటి ఒక పుస్తకంగా కాక నాలుగు పుస్తకాలుగా వెలువడనున్నదన్న ప్రకటనలోని కనీస మద్దతు ధరను చూసి కొందరు రచనాభిమానులు 'మేము వెయ్యిన్నూట పదహార్లే పంపాము...మిగతా సొమ్ము పంపాలా?' అనీ, 'మేము వెయ్యిన్నూట పదహార్లే పంపాము... కొరియర్ ఖర్చులే ఎక్కువవుతాయి కదా... మిగతా సొమ్ము పంపుతా' మనీ అన్నారు.

వారందరికీ 'ఒకసారి ఒకటనుకున్న తర్వాత ఏదేమైనా దానికి కట్టుబడి ఉండడం మా నైజం. అంచేత ఈసారికిలా జరిగిపోనిద్దాం' అని జవాబివ్వడం జరిగింది.

వెయ్యిన్నూట పదహార్లలో సగంపైగా కొరియర్ ఖర్చులకే పోతుందన్నది వేరే విషయం!

ఈ సంపుటి తయారీ పనులు బాగా ఊపందుకుంటున్న సమయాన మరికొన్ని కొత్త కొత్త ఆలోచనలు వస్తున్నాయి. వాటికి పూర్తి స్వరూపం ఏర్పడగానే మీ ముందుంచగలము. రచనాభిమానులు మా ఆలోచనలను, కార్యాచరణను ఆమోదించి ప్రోత్సహించగలరని మా ప్రగాఢ విశ్వాసం!


300

# కిరణ్ ప్రభ

# చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

రేఖాచిత్రం



## ఆకాశం నా హృదయం

ఆకాశం –
సాయం సంధ్యలో ఓ సూర్యుడ్ని మింగేస్తుంది,
తొలి సంధ్యలో అదే సూర్యుడ్ని ప్రసవిస్తుంది,
జాబిలి పయనం కోసం వెన్నెల వీధుల్ని చూపిస్తుంది,
చీకటి వేళల్లో తారాతోరణాల్ని పేరుస్తుంది,
ధవళకాంతుల మేఘాలకు రాగమాలిక తానౌతుంది,
కారుమబ్బుల ఘర్షణకు మెరుపుతీగల బదులిస్తుంది,
జడివానతో అవనీతలాన్ని ముంచేస్తుంది,
వానవిల్లుతో తానే వొంగి వచ్చి నేలనమ్మ
నోదారుస్తుంది!
అందరికీ కొంచెం కొంచెం కనిపించీ
అనంతంగా విశ్వాన్ని ఆవరించీ
చీకట్లోనూ, వెలుతురులోనూ
ఉత్తేజమే ఊపిరిగా కనిపిస్తుంది ఆకాశం..!!
హృదయం –
సంతోషం ఎగసినప్పుడు–
పోటెత్తిన సముద్రమౌతుంది...!
విషాదం హిమవర్షమైతే
జ్ఞాపకాల చలిమంటల వెచ్చదనమిస్తుంది..!
తోడొకరై కలిసినపుడు –
ఆకాశహర్మ్యంపై బావుటా ఎగరేస్తుంది...!
ఒంటరితనం మిగిలినప్పుడు –
అంతర్మథనంతో గీతాసారం వినిపిస్తుంది..!
అంతా కలిసొచ్చినపుడు,
పూలతోటలో వసంతగీత సంపుటి తానౌతుంది..!
పరిస్థితులు కత్తులు దూస్తే,
ఏకవ్యక్తి సేనగా పోరాడుతుంది..!
ఎప్పుడూ మనకగుపించనిదీ,
ఏనాడు మనల్ని వీడనిదీ,
గగన సమానం మన హృదయం...!

(అక్టోబర్ 2003)

# అద్వైతం

## అనువాద కథ



హరి భారంగా అడుగులు వేసుకొంటూ వేదికనెక్కాడు. చాలా ఖరీదైన కంజీవరం పట్టుచీరలో పెళ్లికూతురు ముస్తాబులో రేవతి అప్సరసలా ఉంది. వరుడు కృష్ణ కూడా చూడ్డానికి బాగా ఉంటాడు. కృష్ణని చూడగానే హరిలో అసూయాగ్నులు రగులుకొన్నాయి. చేతిలో తుపాకి కనక ఉంటే కాల్చిపారేద్దామన్న కోపం వెల్లుబికింది. తనవంతు రాగానే రాని నవ్వుని బలవంతంగా తెచ్చుకొని, లోగొంతులో అభినందనలు తెలిపి బయటపడ్డాడు. విందారగించకుండా కళ్యాణమండపం విడిచి వెళ్ళాడు. తాము కలిసి చేసిన మధుర సంభాషణాల్ని మరిచి, స్మృతులను చెరిపేసుకొని, రేవతి తనవైపు నిర్లక్ష్యంగా చూడ్డం హరినెంతగానో బాధించింది. కృష్ణ తన కంటే ధనవంతుడు. విద్యావంతుడు. పొడగరి. అందగాడు. రంగు చాయ ఎక్కువ. ఏ విధంగా చూసినా కృష్ణ తనకంటే అధికుడు. రేవతి తన్ను కాదని కృష్ణవైపు మొగ్గుచూపడంలో ఆమె దృష్ట్యా సమంజసమే!

ఒంటరిగా, దీనవదనంతో నిర్మానుష్యమైన చీకటి దారినిపట్టి పయనిస్తున్న హరిలో నిరాశా నిస్పృహలు ద్విగుణీకృతమైయ్యాయి.

శీతాకాలపు చీకటి త్వరలోనే మరింత చిక్కబడి చలిగాలి వీచసాగింది. హరిలో చిన్న వణుకు ప్రారంభమైంది. చిన్నగా పడ్తున్న చినుకులు చూస్తుండగానే పెద్ద వర్షంగా మారాయి.

దూరంగా ఉన్న ఓ మందిరంవైపు పరుగు తీసి అందులో ప్రవేశించాడు.

రేవతి చేసిన ఘనకార్యం వల్ల తనకేమాత్రమూ విచారం లేదన్నట్లుగా ప్రత్యేకంగా ధరించిన దుస్తులు తడిసి ముద్ద య్యాయి. రేవతి తనకీ, తన ఆహార్యానికీ ఏమాత్రపు విలువనీ యివ్వలేదు. ఎదుట తను లేనట్టుగానే ప్రవర్తించింది.

న్యూనతా భావం ముసురుతోండగా జేబులోంచి రుమాలు తీసుకొని మొహం తుడుచుకొన్నాడు.

వర్షం పడుతోనే ఉంది.

పూజారి హరిని గమనించాడు.

ఏమైనా తింటావా అని ఆదరంగా అడిగాడు.

విందారగించకుండా వచ్చేసిన కారణంగా ఆకలిగానే ఉంది. ఓ అరిటాకునిండా పూజారి అందించిన ప్రసాదాన్ని మారు మాట్లాడకుండా తినేశాడు.

వర్షం ఉరుములు మెరుపులతో ఉధృతమైంది.

పూజారి ఓ చాపనీ, కంబళిని యిచ్చి, "యింత రాత్రి వర్షంలో ఎక్కడికి పోతావు? కాస్త యిలా మంటపం లోపలగా గర్భగుడి ద్వారానికి పక్కగా పడుకో. జల్లు పడదు" అని గుడి వెనకవైపు ఉన్న తన యింటికి పోయాడు.

హరి పూజారిగారి మంచితనానికి జోహార్లర్పిస్తూ, 'భగవంతుడా! నువ్వు మోసగాడివి. నాకు తీరని అన్యాయం చేశావు!' అనుకొంటూ ఓ తిరస్కారపూర్వకమైన నమస్కారం చేసి, చాప పర్చుకొని నడుం వాల్చాడు.

ఎంతసేపు పడుకొన్నాడో హరికి తెలియలేదు. ఒక పెద్ద ఉరుముతో హరికి మెలుకువ వచ్చింది.

ఎదురుగా మోహన రూపంతో, అందమైన చిరునవ్వుతో నిగనిగలాడే నల్లటి మేనుతో ఓ వ్యక్తి నిలబడి ఉన్నాడు. అతని దట్టీలో ఓ వేణువు కనబడ్తోంది.

హఠాత్తుగా కళ్లెదుట నిలబడ్డ ఆ వ్యక్తిని చూసి హరి కంగారు పడలేదు.

"ఎవరు మీరు ?... ఒకవేళ మీరు కాని... ?" – హరి మాట ముగించలేకపోయాడు.

"బాగు, బాగు! నన్నే గుర్తించలేదా? నేను దేవుణ్ణి. నాకు చాలా పేర్లే ఉన్నాయి మరి!"

ఆ వ్యక్తిలో భగవదంశాలు స్పష్టంగా కనబడుతున్నా సినిమాల్లోనూ, చందమామ పత్రికల్లోనూ చూసిన రూపానికి భిన్నంగా ఉన్నాడు. తెల్లటి ఖద్దరు లాల్చీ పైజమాలు తొడుక్కుని ఉన్నాడు. నడుంచుట్టూ ఓ తెల్లటి వస్త్రాన్ని బిగించి కట్టుకొన్నాడు. అందులోంచే వేణువు బయటకు చొచ్చుకొని కనబడ్తోంది.

"మీకేం కావాలి?" – హరి అడిగాడు.

"ఇది మరీ బావుంది, నాకేం కావాలా!? నాకేవిధమైన

**ఓ** కుటుంబంలోని పెద్దవారు రచయితలైతే వారి కుమారులు తండ్రి రచనలకు సార్థకత కల్పించాలని ఆంగ్లానువాదం చేసి ప్రచురించడం గురించి మనకు తెలుసు.

డా॥ పింగళి గోపాల్‌గారు చాలా కాలం ఇంగ్లండ్ ఉన్న కారణంగానో లేక మరేదైనా కారణమో తెలీదుగానీ ఆంగ్లంలో ఓ కథ రాయగా ఆయన తండ్రిగారు దాన్ని తెలుగీకరించి ప్రచురణకు పంపేరు.

'అద్వైతం' కథావస్తువు భారతీయ సంస్కృతికి ప్రతీక. కథ రాయబడిన తీరు ప్రశంసనీయం!

తండ్రి స్వతహాగా మంచి రచయిత ఐన కారణంగా అనువాదం సాఫీగా, చదవ చక్కగా సాగింది.

రచయితలైన తండ్రీ కొడుకులకు మా అభినందనలు! – సంపాదకుడు

కామనలూ, వాంఛలూ లేవు. నువ్వే ఏదో అడగదల్చుకొన్నావు. నువ్వు భగవంతుణ్ణి మోసగాడవని నిందించడం అభ్యంతరకరం! నువ్వు ఏదో వేదనలో ఆ మాటనుంటావు. అందుకని క్షమార్హుడవు. మా సమాచారం ప్రకారం నువ్వు సత్ప్రవర్తన కలవాడివి... ఆ కారణంగా నీ ఒకటి రెండు కోరికలను నెరవేర్చడానికి నిర్ణయం తీసుకోబడింది. రెండుకు మించని వరాలడుగు"

హరి తన జీవితాన్ని వేగంగా బేరీజువేసుకొని సందేహాత్మకంగా అన్నాడు.

"నేను పక్కా అతిసామాన్యమైన జీవితాన్ని గడుపుతూ వచ్చాను. ఏదో అప్పుడప్పుడూ ముష్టివాళ్ళకు ఓ రూపాయి కాసు వాళ్ల జోలెలో పడేయడంకన్నా నేను ప్రత్యేకించి ఎవరికీ సహాయమూ చేయలేదు, ఎవరికీ కావాలని అపకారమూ చేయలేదు"

"నువ్వు గత జన్మల్లో ఎన్నో దానధర్మాలుచేసి, పుణ్యకార్యాలు నిర్వహించావు. నువ్వు రెండు వరాలకు అర్హుడవు ... నా మాట నమ్ము!"

"నేను మిమ్మల్ని ఏమని పిలవాలి?

" నేను చెప్పానుకదా నాకు చాలా నామధేయాలున్నాయని? కృష్ణా అని పిలు"

"ఆ పేరు కాదు... మిత్రా అని పిలిస్తే అభ్యంతరమా?"

"అలాగే పిలు... మంచిపేరే తట్టింది!"

"నేను ఏదైనా అడగొచ్చా?"

"ఆహా, దివ్యంగా!"

"రేవతి నా దగ్గరకు తిరిగి రావొచ్చా?"

"అది సాధ్యం కాదు. దానికోసమని కాలచక్రాన్ని వెనక్కి తిప్పాలి. అందుకు నీకు కావల్సినంత అర్హత లేదు"

"రేవతిని అనుక్షణమూ చూడనిదే, రేవతి లేనిదే నేను బ్రతకలేను. అందుకని ముమ్మూర్తులా రేవతిలా ఉండే అమ్మాయి నాకు కావాలి!" హరి కనుకొలకుల్లోంచి రెండు కన్నీటి చుక్కలు రాలాయి.

"నన్నుఒక్క క్షణం ఆలోచించనీ!" – మిత్రా నవ్వుతూ అన్నాడు. ఒకటి కాదు, కొన్ని క్షణాలు నుదుటిమీద వేళ్ళని పాముకుంటూ ఆలోచిస్తూ చివరికి అన్నాడు.

"రేవతిలాంటి అమ్మాయి ఉంది. కానీ ఈ భూలోకంలో కాదు. మన విశ్వానికి సమానాంతరంగా జమదగ్నమనే విశ్వముంది. అందులో విశ్వామిత్రమనే నక్షత్రమండల ముంది. ఆ నక్షత్రమండలంలో భాస్కర అనే నక్షత్రగ్రహ కూటమిలో వసుధ అనే గ్రహంలో రేవతిలాంటి అమ్మాయి అతికష్టం మీద నా దృష్టిలోకి వచ్చింది మరి! ఏమంటావు?"

"అంతదూరం గ్రహాంతరయానం చెయ్యాలా? మన ఈ భూలోకంలో ఎవరూ లేరా?"

"రేవతి పోలికలు గల వ్యక్తులు కొంతమంది లేకపోలేరు. కానీ అచ్చు రేవతిలాంటి అమ్మాయే కావాలంటే గ్రహాంతరాయనం... కాదు... నేను చెప్పిన విశ్వాంతరయానం చెయ్యాలి"

"అంటే చాలా విశ్వాలున్నాయా? ఇంతవరకు ఉన్నదంతా కేవలం ఒకటే విశ్వమన్నభ్రమలో ఉన్నాను"

"విశ్వాల సంఖ్య కూడా అనంతమే! నేను చెప్పిన ఈ విశ్వం వాస్తవానికి మనకి కొన్ని అంగుళాల దూరంలోనే

ఆంగ్లం: డా॥ పింగళి గోపాల్

తెలుగు: ఎలక్ట్రాన్

# ఉత్తర రచన

## ఒక చట్టపరమైన హామీ!

నిన్న (26-3-2017) 'రచన' సంపాదకులు శాయిగారు దూరవాణి ద్వారా మాట్లాడారు.

"మీ నవలిక 'డింకనేష్' మే నెల 'రచన'లో ప్రారంభమవుతుంది" అన్నారు.

"నేను డిసెంబర్ 2002కి, ఫిబ్రవరి 2012కి మధ్య ఉన్న దశాబ్దకాలంలో మూడు తడవలు ఇథియోపియాలోనున్న అర్బామించి(నలభై నీటి బుగ్గలు ఉన్న పట్టణం)లో జలవనరులకి తూర్పు ఆఫ్రికాలో పేరు మోసిన విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విభాగంలో వృద్ధ (సీనియర్) ఆచార్యుడిగా పని చేసాను. అప్పుడు నాకు ఎన్నో సంతోషం కలిగించిన అనుభవాలు, కోపం తెప్పించిన అనుభవాలు, భౌతికంగా ఆరోగ్యాన్ని ఇబ్బంది పెట్టిన అనుభవాలు కలిగాయి. విద్యార్థులు, అధికారులు నన్ను అభిమానించారు. ఆ అనుభవాల దారాలు చిక్కుముడులు పడి వాటిలోని అంతఃసూత్రం వెతికి పట్టుకోవటానికి నాకు 5 ఏళ్ళు పట్టింది. ఆ సూత్రం దొరికాక వ్రాసిన యాత్రా సాహిత్య రూపంలో వ్రాసిన నవలిక ఇది.

ఇప్పుడు దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా అమరేంద్రగారు, "అవును ఇది యాత్రా సాహిత్యమే..." అంటే ఇది ఆ కోవలోకి చేరిపోతుంది. "ఇది కాదు..." అంటూ ఆయన తీర్పు చెప్పితే కాకుండా పోతుంది. అందుకని వారిని ముద్ర కొట్టమని బతిమాలుతున్నాను.

ఈమధ్య 'మాయాబజారు'కి 60 ఏళ్ళు, 'రచన' పత్రికకి 25 ఏళ్ళు నిండిన సందర్భంగా, 'రచన' ప్రారంభ సంచికలో 25 ఏళ్ల ముందు ప్రచురితమైన నా వ్యాసం 'మాయబజార్'ని 'రచన రజతోత్సవ సంపుటి'లో వేస్తున్నట్టు తెలియచేస్తూ శాయిగారు చివరో మాట అన్నారు.

అది : "మీరు మీ 'మాయాబజార్' వ్యాసంతో పాటు వ్రాసి ఇచ్చిన హామీపత్రంలో మీ చివరి నవలిక, కథ 'రచన'లో ప్రచురిస్తామని ఉన్నది కనక మీరు జీవితంలో వ్రాయబోయే చివరి కథ త్వరగా వ్రాసి పంపండి"

అదృష్టం కొద్దీ నేను నా చివరి సాంకేతిక వ్యాసం 'రచన'కి వ్రాస్తానని వాగ్దానం చెయ్యలేదు. అందుకని జలశాస్త్రం గురించి 'చైతన్యం' పత్రికలోని వ్యాసాలే నా చివరి సాంకేతిక వ్యాసాలు.

అల్లాగే ఆ వాగ్దానంలో సాహిత్య వ్యాసం ప్రసక్తి లేదు. అందుకని 'చినుకు' (ఫిబ్రవరి 2017)లో వ్రాసిన 'యాత్రా సాహిత్యం' అన్నదే ఆ చివరి వ్యాసం.

నాకు 78 ఏళ్ళు నిండేసరికి బహుశా నా చివరి కథ వ్రాయటం పూర్తి అవుతుంది అనుకుంటున్నాను.

ఆపైన తెలుగు పాఠకులకి నా రచనలు చదవాల్సిన బెడద ఉండదు.

ఇది ఈ నూతన సంవత్సరంలో వారికి నేను చెప్పదలుచుకున్న శుభవార్త! చేస్తున్న వాగ్దానం!

నా భవిష్యత్తు కార్యక్రమాలలో ఒకటి వివిన మూర్తి సప్తతి.

అప్పుడు, "మా రోజుల్లో మంచి కథలు వచ్చేవి. నేను మానేసాక రావటం లేదు" అని మగపెళ్ళివాడైన శర్మ, "ఇది బాగా లేదు... అది బాగా లేదు" అనేయచ్చు అనుకుంటున్నాడు.

*- కవన శర్మ (బెంగుళూరు)*

*(శ్రీ పింగళిగారి మాటల గారడీ మీ అణువణువునా జీర్ణించుకుపోయిందన్న విషయం మీ 'హామీ' మరోసారి ఋజువు చేసింది. మీ శుభవార్త అశుభవార్త కావాలనీ, వాగ్దాన భంగం జరగాలనీ మనఃపూర్వకంగా కోరుకుంటూ.... - సం॥)*

'రచన' పత్రికలోని కథలు, వివిధ ఆర్టికల్స్ ఎంతో బాగుంటాయి. మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

*- దిగుమర్తి సుందర్ శ్రీనాథ్ (బెర్హంపూర్)*

సంతోషం, బాధ ఒకేసారి కలిగే సందర్భాలు కొన్ని ఉంటాయి. అలా జరిగినప్పుడు ఎవరితో అయినా అది పంచుకోవాలని అనిపించడం సహజమేనేమో తెలియదు. అటువంటి ప్రయత్నమే నాది. మాటలు పేర్చుకొని చెప్పడం సరిగ్గా చేతకాదు నాకు. మన్నించండి.

ఈ మధ్య మొట్టమొదలు 'రచన' వచ్చిన వెంటనే, ఎంత పనిలో ఉన్నా, 'ఫేమిలీ ఆల్బమ్' చదవడం అలవాటు అయింది. మధ్యతరగతి కుటుంబాలలో రోజూ జరిగే సంఘటనలే హృదయానికి హత్తుకునేలాగా రాస్తున్న మల్లాది వెంకట కృష్ణమూర్తి గారికి వేల వందనాలు. ఆయన రాసే కొటేషన్స్ నా ఫేవరెట్స్. జీవిత సత్యాలని సబ్‌టెల్ హ్యూమర్‌కి ఆర్ద్రతని జోడించి సింపుల్‌గా చెప్పడం ఆయన ప్రత్యేకత అనిపించింది. అందుకే మొదట్లో సంతోషం, బాధ ఒకేసారి కలిగాయి అని అన్నాను.

దేరార్ ఫ్యూ థింగ్స్ ఇన్ దిస్ వరల్డ్ హుచ్ వన్ విషెస్ టు ట్రెజర్ యాస్ మెమొరీస్ ఫర్ ఎ లైఫ్‌టైమ్.

'రచన' విల్ ఆల్వేస్ ఎమాంగెస్ట్ ది ఫోర్‌మోస్ట్ ఫర్ మి.

థాంక్ యూ ఫర్ బ్లెస్సింగ్ అస్ విత్ దిస్ వండర్‌ఫుల్ మ్యాగజైన్.

*- శిరీష కొండపల్లి (బెంగుళూరు)*

'రచన' మార్చి సంచికలో 'సాయి లీలలు' కథ ప్రచురణ

## మీ ఫోన్ నెంబరు ?... దయచేసి తెలియజేయండి!

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' భారీగా తయారౌతున్న కారణంగా దాన్ని కొరియర్/ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ ద్వారా మాత్రమే పంపడం వీలవుతుంది.

అందుకు మీ చిరునామాతో పాటుగా ఫోన్ నెంబరు కూడా తప్పనిసరి.

ఈ సంపుటి ప్రచురణలో భాగస్వాములైన వారి ఫోన్. నెం.ల కోసం ఇదివరలో వారి నుంచి అందిన ఉత్తరాలనూ, పజిలింగ్ పజిల్ కూపన్లనూ వెదికిన మీదట కొందరి ఫోన్. నెం.లు దొరికేయి.

అయినా ఈ క్రింది కొద్దిమంది ఫోన్ నెంబర్లు ఇంకా మాకు తెలియరాలేదు.

దయచేసి ఇ-మెయిల్/ఫోన్/ఉత్తరం ద్వారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

– సంపాదకుడు

- మంత్రవాది రామమూర్తి (ముంబయ్)
- పి.వి. రామారావు (హైదరాబాదు)
- సి.వి.ఎస్. రామకృష్ణ (హైదరాబాదు)
- జి. లక్ష్మి అరుణ (మణిపాల్)
- కె.వి. సూర్యనారాయణ (సికిందరాబాదు)
- ఎన్. సుధారాణి (హైదరాబాదు)
- కె.ఎ. రాజు (హైదరాబాదు)
- ఇ. సూర్య (సేలం)
- ఎం.వి.కె. శర్మ (హైదరాబాదు)
- ఎన్. శ్రీరామమూర్తి (విశాఖపట్టణము)
- కె.యస్. కామేశ్వరరావు (కాకినాడ)
- బి. విజయలక్ష్మి (ముంబయ్)
- కె.ఆర్. రావు (విశాఖపట్టణము)
- మద్దాళి నిర్మల (విజయవాడ)
- తాతిరాజు జగన్ (బెర్హంపూర్)
- ఎం. కృష్ణమోహనరావు (హైదరాబాదు)
- కె.ఎస్.ఎన్. మూర్తి (చెన్నయ్)
- ఎస్. ఎస్. జగన్నాథరావు (హైదరాబాదు)
- ఎమ్. కామేశ్వరమ్మ (విశాఖపట్టణము)
- కె.వి. ప్రసాద్ (హృషీకేష్)
- ఎన్.సి.ఎస్. సుధారమ (డొంబివిలి)
- డి. ప్రభాకరరావు (హైదరాబాదు)
- ఐ.ఎస్. శాస్త్రి (న్యూ ఢిల్లీ)
- డి. వసుంధర (కావలి)
- ఎం. ఇందిర (గుర్‌గావ్)
- ఎన్. సర్వలక్ష్మి (రామచంద్రాపురం)
- నారాయణ చైతన్య (ఉచ్చిలి)
- ఆర్. గౌరి (హైదరాబాదు)
- ఆర్. పద్మావతి (బెంగుళూరు)
- కె. వెంకటరావు (సికిందరాబాదు)
- ఆర్.వి.సిహెచ్. కేశవరావు (హైదరాబాదు)
- ఎమ్. శ్రీలత (హైదరాబాదు)
- కె.వి. పద్మావతి/కే.బా. నాగరాజు (బెంగుళూరు)
- తాండ్యాల రామ్‌చందర్ (చెన్నూరు)
- ఎన్. మురళీ మోహన్ (సికిందరాబాదు)
- వై. ఉషాకిరణ్ (ఆగ్రా)
- పి.పి. సారధి (హైదరాబాదు)
- జి. శ్రీకృష్ణ (హైదరాబాదు)
- వై. మైథిలీ కుమారి (హైదరాబాదు)
- సి.యస్.ఆర్. ఆంజనేయులు (హైదరాబాదు)
- సి. నారాయణ స్వామి (బెంగుళూరు)
- కె.వి.ఆర్. మూర్తి (బెంగుళూరు)
- ఎస్.ఎస్. లక్ష్మి (కోబ్రా)

నిరాశ కలిగించింది. కథ హాస్యస్ఫోరకంగా కాక హాస్యాస్పదంగా ఉన్నది. కథావస్తువులోగాని, రచనాశిల్పంలోగాని, శైలిలోగాని, సంభాషణా నైపుణ్యంలోగాని 'రచన' స్థాయికి తగినట్లు లేదు. ఈ విషయంలో ముందుముందు ఇంకొంచెం జాగ్రత్త తీసుకోగలరని ఆశ. చిత్తగించగలరు.

రచన' ఏప్రిల్ సంచికలో మానవసంబంధాలను సునిశితంగా సమీక్షించిన 'తల్లి గులాబీ' కథ మనసుల్ని హత్తుకునేలా ఉంది. రచయిత శ్రీనివాసరెడ్డిగారికి, 'రచన'కూ అభినందనలు.

– రామమూర్తి వి. కంచి
(బెంగుళూరు)

## ముఖ్య ప్రకటన!... చందాదారులకు సరికొత్త ప్రణాళిక!

ఈ మధ్య కొన్ని నెలలుగా 'రచన' పంపబడే కవరు మీద చందాదారుల చిరునామాతో బాటుగా సబ్‌కోడ్ నెం., చందా ఏ సంచికతో ముగుస్తుందోనన్న వివరాలు ఇవ్వలేకపోతున్నాము.

ఆ కారణంగా చాలామంది చందా కాలపరిమితిని పొడిగించుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు.

అలాంటి వారు తరచుగా వివరాలు అడగడం, మేము చెప్పడం జరుగుతూ వస్తోంది.

*ఈ పరిస్థితికి దారితీసిన కారణాలు రచనాభిమానులకు విదితమే గదా!*

ఈ ఇబ్బందిని అధిగమించడానికి సరికొత్త ప్రణాళికను తయారు చేస్తున్నాము. దాని ప్రకారం చందాదారులు ఎలాంటి ఇబ్బందీ పడకుండా భవిష్యత్తులో ప్రతీ ఏడాదీ జనవరి నెలలో రొటీన్‌గా సొమ్ము పంపే వెసులుబాటు కలుగజేయడమే ఈ ప్రణాళిక ముఖ్య లక్ష్యం! ***అందులో భాగంగా –***

✪ ఈ క్రింద పేర్కొన్న చందాదారుల కాలపరిమితి రాబోయే కొద్ది నెలల్లో పూర్తవుతుంది. వీరందరూ కేవలం **రు.450/–** మాత్రమే **(జూన్ 20, 2017 లోపల)** పంపి తమ చందాకాలపరిమితిని పొడిగించుకోవలసిందిగా కోరుతున్నాము. సబ్‌కోడ్ నెం. గుర్తులేని వారికి ఈ జాబితాలో పేరు వెతుక్కోవడం అన్నది శ్రమతో కూడుకున్న పనే అయినా దయచేసి కొంచెం ఎక్కువ ఓపిక కొనితెచ్చుకోగలరు!

✪ *ఇప్పటికే చందాకాలపరిమితి పొడిగింపుకై వ్యక్తిగతంగా కొన్ని వందల మందికి రాసిన ఉత్తరాలు అందుకున్న వారి పేర్లు ఈ జాబితాలో లేవు. వారు కూడా వెంటనే స్పందించి* **రు.700/–** మాత్రమే **(జూన్ 20, 2017 లోపల)** పంపి ఎప్పటిలా తమ సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాము.

✪ మీరు ఈ ప్రకటనకు స్పందించేటప్పుడు మీ ఫోన్ నెం. తప్పనిసరిగా తెలియజేయగలరు.

✪ *ఈ ప్రకటనకు సకాలంలో స్పందించిన వారికి మాత్రమే 2018లో 'రచన' అందుతుంది. స్పందించని వారికి మా దగ్గిర మిగులుగా ఉన్న వారి సొమ్మును చెక్కు ద్వారా వాపసు చేయడం జరుగుతుంది.*

✪ **సరికొత్త ప్రణాళికను అతి త్వరలో ప్రకటించగలము.**

0081 : ఎన్. రమణమూర్తి (శ్రీకాకుళం)
0117 : సి.ఎస్.ఆర్. ఆంజనేయులు (హైదరాబాద్)
0259 : ఎస్.పి.శైలజ (చెన్నయ్)
0413 : ఎ.వి. రావు (నవీ ముంబయ్)
0452 : సి. రామచంద్రరావు (హైదరాబాద్)
0486 : పి. యామిని (బెంగుళూరు)
0519 : టి. రామతులశమ్మ (చెన్నుపల్లి)
0588 : ఎ. రామానంద (తిరుపతి)
0619 : కె.ఎస్.ఆర్. మూర్తి (ముంబయ్)
0676 : ఎన్. సుధారాణి (హైదరాబాద్)
0755 : ఆర్. శ్రీనివాసన్ (చెన్నయ్)
0792 : అల్లంరాజు సత్యనారాయణ (థానే)
0885 : సి. కృష్ణారావు (శ్రీకాకుళం)
0900 : పి. నాగేశ్వరరావు (ముంబయ్)
1010 : కాశీ అమరజ్యోతి (హైదరాబాద్)
1182 : ఎ. గోపీనాధరావు (విజయనగరం)
1268 : ఎమ్.బి. రాజు (సికింద్రాబాద్)
1288 : సి. పూర్ణచంద్రరావు (హైదరాబాద్)
1356 : డి. కామేశ్వరి (హైదరాబాద్)
1366 : లక్ష్మి జూపూడి (హైదరాబాద్)
1379 : ఎ.శ్రీనివాసరావు (విశాఖ)
1408 : అక్షర స్కూల్ (కాకినాడ)
1411 : ఎమ్. వీరభద్రరావు (కాన్పూర్)
1463 : డి. వెంకట్రామయ్య (హైదరాబాద్)
1473 : ఆర్. లక్ష్మీ కమల (పోరంకి)
1485 : జి.ఎ. మంగాదేవి (హైదరాబాద్)
1486 : కె. లక్ష్మీ తులసి (కాకినాడ)
1540 : ఎ. విజయామూర్తి (విశాఖ)
1553 : భమిడిపాటి గౌరీశంకర్ (నరసన్నపేట)
1564 : ఎస్. జె. కుమార్ (జెంషెడ్‌పూర్)
1609 : పి. సరోజాదేవి (బెంగుళూరు)
1610 : కె. నీరజ (సికింద్రాబాద్)
1641 : అవ్వా విజయలక్ష్మి (మచిలీపట్నం)
1643 : ఎన్. శ్రీధర్ (హైదరాబాద్)
1644 : డి. విద్యేశ్వరి (హైదరాబాద్)
1675 : బి.ఎస్. షెట్టి (హైదరాబాద్)

1745 : కె.టి. శాస్త్రి (బెంగుళురు)
1755 : జి.ఆర్.ఎల్.నారాయణ (విశాఖ)
1783 : ఎం. శంకరన్ (చెన్నయ్)
1822 : ఎం.వి. జానకిరాం (హైదరాబాద్)
1839 : ఎమ్. కుసుమ (న్యూ ఢిల్లీ)
1864 : ఎన్.సి.ఎస్. సుధారాణి (డొంబివిలి)
1871 : మాంటిస్సోరి స్కూల్ (కర్నూలు)
1884 : ఎస్. సీత (కాకినాడ)
1891 : నాయుని కృష్ణమూర్తి (చౌడేపల్లి)
1909 : ఎమ్. హేమలత (హైదరాబాద్)
1928 : బి. ఉమాదేవి (ఖమ్మం)
1935 : బి.ఎల్.ఎన్. శాస్త్రీ (హైదరాబాద్)
1951 : కె.వి.వి.ఎల్ అన్నపూర్ణ (హైదారాబాద్)
1967 : డి.ఎస్.ఆర్. ప్రసాద్ (సికిందరాబాద్)
2031 : టి. రాజేశ్వరి (విశాఖ)
2043 : బి. విజయవర్ధన్ (హైదరాబాద్)
2074 : వై. భవాని (హైదరాబాద్)
2075 : తెనాలి శేషగిరిరావు (పీలేరు)
2158 : పి.ఎల్.కె. శాస్త్రీ (నవీ ముంబయ్)
2206 : కె.యఎస్. దేవి (మొహిత్ నగర్)
2210 : తాండ్యాల రామచందర్ (చెన్నూరు)
2211 : జె. సింహాద్రినాయుడు (కలిగొట్ల)
2216 : కె. బాలకృష్ణ (హైదరాబాద్)
2219 : కె.వి.ఎస్. యోగానంద్ (హైదరాబాద్)
2229 : లక్ష్మి. హెచ్ (హైదరాబాద్)
2235 : ఎస్. వైదేహి (భువనేశ్వర్)
2242 : వై.ఆర్. బెనర్జీ (హైదరాబాద్)
2286 : ఎస్.వి. చలం (న్యూ ఢిల్లీ)
2300 : పి. శ్రీధర్ గోపాల్ (పూణే)
2302 : కె. దుర్గాబాయి (జగదల్‌పూర్)
2313 : టి. విజయలక్ష్మి (విశాఖ)
2324 : డి. జగదీశ్వరి (ఏలూరు)
2354 : ఆర్.ఎ. శాస్త్రీ (హైదరాబాద్)
2367 : ఎమ్.ఎస్. మూర్తి (నవీ ముంబయ్)
2368 : ఎస్.ఎస్. లక్ష్మి (కోబ్రా)
2420 : ఇ. వసుంధర (హైదరాబాద్)
2458 : కె.వి. భద్రయ్య (హైదరాబాద్)
2474 : ఎమ్.వి. రమణారావు (శ్రీకాకుళం)
2482 : ఎం.కామేశ్వరమ్మ (విశాఖ)
2495 : జి.వి.ఎస్.ఎస్. రావు (ముంబయ్)
2503 : వి. వెంకట రమణయ్య (కడప)
2523 : పి.వి.వి. రామకృష్ణ (విశాఖ)
2544 : కావేరీ మణి జయంతి (విజయనగరం)
2564 : డి.జె. కుమారి (హైదరాబాద్)
2580 : కె. మురారి (చెన్నయ్)
2592 : ఎ.వి. సుబ్బారావు (హైదరాబాద్)
2593 : పేరి మహాలక్ష్మి (థానే)
2595 : కె.వి. ప్రసాద్ (హృషీకేష్)
2596 : జె.ఎస్. మూర్తి (హైదరాబాద్)
2606 : వారణాస నాగలక్ష్మి (హైదరాబాద్)
2662 : యు.పి. శాస్త్రి (విజయవాడ)
2672 : పి.వి. రమణప్రసాద్ (హైదరాబాద్)
2673 : జె. సరోజ (హైదరాబాద్)
2674 : ఎన్. మురళీ నందన్ (వడోదర)
2679 : ఎం. రమేష్ (విశాఖ)
2683 : ఎం. శ్రీలత (హైదరాబాద్)
2726 : ఎస్. సుభాషిణి (హైదరాబాద్)
2742 : కె.ఎస్. అరుణ్ కుమార్ (జబల్‌పూర్)
2763 : నెహ్రూ వి రాయప్రోలు (విశాఖ)
2767 : టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి (మదనపల్లి)
2789 : మండా హేమలత (హైదరాబాద్)
2818 : ఎల్. ప్రేమసాగర్ (విశాఖ)
2827 : పి.వి.ఎస్. పద్మావతి (విశాఖ)
2830 : శారద చల్లా (హైదరాబాద్)
2850 : రాందాస్/పుష్పాంజలి జి (హైదరాబాద్)
2865 : కె.వి.ఆర్.రావు/రాజ్యశ్రీ (హైదరాబాద్)
2883 : వి. ప్రసూన (ఖాజీపేట్)
2893 : బి. జగన్నాథరావు (నాగ్‌పూర్)
2906 : సి.వి.ఎస్. రామకృష్ణ (హైదరాబాద్)
2931 : ఎ.వి.ఎల్.ఎన్. అప్పారావు (కాకినాడ)
2932 : కె. వసుంధర (హైదరాబాద్)
2933 : జె. సమతా శ్రీకాంత్ (బెంగుళూరు)
2936 : బి. సూర్యమోహన్ (బెంగుళూరు)
2953 : రాజ్యలక్ష్మి సేథ్? (హైదరాబాద్)
2961 : జి. శోభారాణి (బెంగుళూరు)
2962 : మూతా లక్ష్మి (కాకినాడ)
2966 : పి. నిర్మల (ముంబయ్)
2995 : సి. అపర్ణ (హైదరాబాద్)
3003 : లక్ష్మీ రాఘవ (కురబలకోట)
3011 : ఎన్. నీరజ (ముంబయ్)

3020 : ఆర్. హైమవతి (హైదరాబాద్)
3021 : అనపర్తి పద్మావతి (బొబ్బిలి)
3029 : గోగినేని మణి (విశాఖ)
3044 : ఎన్.బి.కె. మూర్తి (నవీ ముంబయ్)
3057 : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి (వి)
3060 : కె. రవీంద్రనాథ్ టాగోర్ (హైదరాబాద్)
3076 : వై. రాజ్యలక్ష్మి (హైదరాబాద్)
3087 : ఎస్. విమల (హైదరాబాద్)
3104 : టి. విమలాదేవి (హైదరాబాద్)
3113 : లలిత ఘంటసాల (పూణే)
3114 : కె.వి. రమణారావు (హైదరాబాద్)
3120 : సి. రేణు (సికింద్రాబాద్)
3123 : వాసిరెడ్డి నారాయణరావు (హైదరాబాద్)
3132 : వి. బాలమూర్తి (హైదరాబాద్)
3134 : జె.పి. శర్మ (విశాఖ)
3143 : బెడదకోట పద్మావతి (హైదరాబాద్)
3161 : కె.వి.ఆర్. సుబ్రహ్మణ్యం (హైదరాబాద్)
3166 : అరుణ చాగంటి (కోయంబత్తూరు)
3168 : డి.ఎల్. అన్నపూర్ణ (బెంగుళూరు)
3189 : జి.హెచ్.వి. ప్రసాద్ (నెల్లూరు)
3195 : కె. శివరామప్రసాద్ (ముంబయ్)
3201 : అచ్యుతుని మురళీకృష్ణ (కోఛి)
3209 : సి.వి.ఎస్. పద్మప్రియ (హైదరాబాద్)
3212 : కె.వి.ఎల్. నరసింహారావు (హైదరాబాద్)
3215 : పి. భాగ్యలక్ష్మి (గూడూరు)
3218 : ఎమ్. నాగమణి (చెన్నయ్)
3219 : ఎస్. ప్రమీలాదేవి (హైదరాబాద్)
3226 : సిహెచ్. మాధవి (నెల్లిమర్ల)
3230 : ఎం.బి.ఆర్. శాస్త్రీ (హైదరాబాద్)
3231 : వి.ఎస్. మూర్తి (భీమవరం)
3242 : బి.వి. సూర్యకుమార్ (వడోదర)
3244 : ఎస్. జానకీ సుబ్రహ్మణ్యం (హైదరాబాద్)
3246 : వై. శ్రీలక్ష్మి (హైదరాబాద్)
3251 : డి.వి. రామారావు (హైదరాబాద్)
3252 : బి. విజయలక్ష్మి (ముంబయ్)
3257 : వి. రామసుబ్బయ్య (చీరాల)
3258 : వి. లలితాంబ (పర్లాకిమిడి)
3260 : టి,కె. ప్రసాద్ (వడోదర)
3261 : ఎమ్. రమాకాంత్ (వడోదర)
3266 : హెచ్. కె. రావు (మణిపాల్)
3285 : సి. రాధాకుమారి (నెల్లూరు)
3297 : సి.ఎన్. స్వామి (బెంగుళూరు)
3301 : ఐ.ఎస్.ఎస్.హెచ్. ప్రసాద్ (న్యూ ఢిల్లీ)
3330 : కె. పుండరీకాక్షుడు (హైదరాబాద్)
3332 : కె. స్వరాజ్యలక్ష్మి (ముంబయ్)
3337 : జెవిపిఎస్ సోమయాజులు (సికిందరాబాద్)
3343 : పి.ఎస్. రావు (నవీ ముంబయ్)
3370 : వై.ఎస్. కమలేంద్రనాథ్ (కాకినాడ)
3375 : పి. సత్యవతి (విజయవాడ)
3388 : వై. హర్షవర్ధనరావు (హైదరాబాద్)
3397 : ఎమ్. సుందర శివరావు (హైదరాబాద్)
3399 : ఇందిరా రాజ్‌గోపాల్ (ముంబయ్)
3402 : కె. విమలాదేవి (జనగావ్)
3405 : వి. ఆర్. కాలేజి (నెల్లూరు)
3410 : కె. విజభాస్కరరావు (హైదరాబాద్)
3411 : ఐ. రాజేశ్వరి (మహబూబ్‌నగర్)
3437 : ఎస్. రవి (కోల్‌కటా)
3438 : వి. బాలకృష్ణ (హైదరాబాద్)
3443 : ఎ. మురళి ముకుంద్ (హైదరాబాద్)
3445 : సి.ఎస్. శాస్త్రి (సికిందరాబాద్)
3452 : వై. కృష్ణమూర్తి (విశాఖ)
3453 : కె. సుభా రఘునాధ్ (ముంబయ్)
3456 : ఎన్. కల్యాణి (విశాఖ)
3460 : ఈడ్పుగంటి హసిత (ఖమ్మం)
3461 : వి.వి. సుబ్రహ్మణ్యం (విశాఖ)
3465 : వి. నిర్మల (హైదరాబాద్)
3468 : కె. శరత్ చంద్ర (హైదరాబాద్)
3473 : వై. మైధిలీ కుమారి (హైదరాబాద్)
3479 : కె. సీతారామమోహనరావు (నాందేడ్)
3487 : వసుంధర కృష్ణమూర్తి (చెన్నయ్)
3488 : యం. దీక్షితులు (కోల్‌కటా)
3491 : వల్లభజోస్యుల జలజ (సికింద్రాబాద్)
3494 : ఎం.డి.వి.బి. వరప్రసాద్ (హనమకొండ)
3496 : సర్వా రామమోహన్ ప్రసాద్ (మచిలీపట్నం)
3497 : పి. కళ్యాణ శారద (సికింద్రాబాద్)
3498 : సిహెచ్.ఎస్. సీత (హైదరాబాద్)
3510 : సి.వి.పి. శర్మ (హైదరాబాద్)
3511 : డి. గిరిధర్ (సికింద్రాబాద్)
3512 : టి.సిహెచ్. హనుమాన్‌రావు (సికింద్రాబాద్)
3516 : కె.వి.ఎస్. శ్యామ్‌సుందర్ (హైదరాబాద్)

3519 : సి. రామమూర్తి (హైదరాబాద్)
3520 : ఎస్.వి. రమణి రావు (న్యూ ఢిల్లీ)
3522 : బి. శ్రీనివాసులు (చెన్నయ్)
3524 : ఆర్.ఎస్.ఆర్. వరలక్ష్మి (విశాఖ)
3530 : మద్దాలి ఎస్.కె.సి.జె. నెహ్రూ (భువనేశ్వర్)
3531 : జి. ఉమారావు (కాకినాడ)
3532 : పన్నాల పార్థసారథి (హైదరాబాద్)
3536 : ప్రిన్సిపాల్, వై.ఎన్. కాలేజి (నరసాపురం)
3536 : శశి సారది (సికింద్రాబాద్)
3540 : మాధవరపు కృష్ణ (కాకినాడ)
3545 : వల్లభాపురం జనార్దన (మహబూబ్‌నగర్)
3547 : ఎస్.వి. ప్రసాద్ (కాకినాడ)
3551 : వై.యస్. ప్రకాష్ (బినా : మ.ప్రదేశ్)
3554 : పి. శారదాంబ (హైదరాబాద్)
3559 : సి. రంగారావు (చెన్నయ్)
3560 : కె. రేవతి (హైదరాబాద్)
3561 : సి.ఎస్.ఆర్. వేణుగోపాలరావు (హైదరాబాద్)
3579 : పి. సురేంద్ర (చెన్నయ్)
3580 : ఎమ్.ఎస్. రామకృష్ణ (హైదరాబాద్)
3589 : కొండపల్లి వీరరాఘవరెడ్డి (విజయవాడ)
3591 : డి. లక్ష్మణరావు (విశాఖ)
3592 : శ్యామల సిహెచ్ (హైదరాబాద్)
3593 : జిఎస్ఆర్‌కె శాస్త్రీ (చెన్నయ్)
3602 : డి. అశోక్ కుమార్ (విజయవాడ)
3616 : దే?వఌరాజు వి.నరసింహారావు (హైదరాబాద్)
3617 : సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసో.(ఏలూరు)
3622 : తన్‌హార్ లైబ్రరీ (హైదరాబాద్)
3631 : కె. నాగవాణి (సికింద్రాబాద్)
3632 : పి. సత్యనారాయణ (విశాఖ)
3633 : సి. సుష్మ (న్యూ ఢిల్లీ)
3635 : జె.బి. గుప్తా (ముంబయ్)
3637 : ఎం. ఉదయలక్ష్మి (కరీంనగర్)
3638 : వై.వి. శివకాంత (అచ్యుతాపురం)
3639 : శింగరాజు రవీంద్ర (నందిగామ)
3642 : ఐ.పి. సుహాసిని (చెన్నయ్)
3643 : అమిరపు సీతారాం (బెంగుళూరు)
3644 : పి.వి.వి. సరస్వతి (హైదరాబాద్)
3645 : ఎస్. కృష్ణమూర్తి (బెంగుళూరు)
3646 : ఎన్.సి. పద్మావతి (హైదరాబాద్)
3647 :అల్లూరి సీతారామరాజు లైబ్రరీ(విజయవాడ)
3648 : సి.ఎస్. రావు (చండీఘడ్)
3649 : బి. వి. పద్మావతి (హైదరాబాద్)
3651 : వి. విమలారావు (చెన్నయ్)
3652 : వరలక్ష్మి (హైదరాబాద్)
3653 : మండవ కృష్ణచంద్ (విజయవాడ)
3654 : బి. శశికుమార్ (హైదరాబాద్)
3655 : ఏలూరి సుమతి (బెంగుళూరు)
3656 : ఎన్. రమాదేవి (స్టేషన్ ఘన్‌పూర్)
3657 : సి.వి.ఎన్. భగవాన్ (హైదరాబాద్)
3658 : న్యాయపతి శ్రీనివాస్ (అణుపురం)
3659 : ఎ. సుబ్బలక్ష్మి (జబల్‌పూర్)
3660 : డి. కోదండరామయ్య (దుర్గాడ)
3661 : సందీప్ దేశాయ్ (వడోదర)
3666 : సైదు ధనలక్ష్మి (హైదరాబాద్)
3667 : జి.వి.ఆర్.ఎస్. శర్మ (చెన్నయ్)
3668 : ఐ.ఆర్.సి.టి.సి. – ఎస్.సి. (సికింద్రాబాద్)
3668 : వెంకట్ చల్లా (న్యూ ఢిల్లీ)
3670 : గుర్రాల విమల (విశాఖ)
3671 : మల్లాది లక్ష్మి (సికిందరాబాద్)
3672 : వె. ఉషాకిరణ్ (ఆగ్రా)
3677 : పాలంకి దుర్గా వెంకటేశ్వర్లు (కాకినాడ)
3678 : ఎమ్. రాజరాజేశ్వరీదేవి (విజయవాడ)
3681 : ఎ. సుధాకర్ (హనమకొండ)
3582 : ఎన్. శసిధర్ (పూణే)
7013 : ఆర్.వి. చలపతిరావు (చంద్రపూర్)
7014 : జనార్ధన్ అంబల్ల (ముంబయ్)
7023 : టి. మధుసూధనరావు (బెంగుళూరు)
7048 : జలంధర (చెన్నయ్)
7054 : డి.ఎల్.ఎన్. రావు (బెంగుళూరు)
7056 : రమా ప్రభాకర్ అరికిరేవుల (హైదరాబాద్)
7057: ఎమ్. నాగేంద్రమ్మ (హైదరాబాద్)
7058 : జె. గిరిజా శాస్త్రీ (సికింద్రాబాద్)
7068 : బి. సుధాకరరెడ్డి (ముంబయ్)
7085 : చాగంటి గౌరీనాథ్ (హైదరాబాద్)
7095 : ఎన్. రవీంద్రనాధ్ (హైదరాబాద్)
7097 : పొత్తూరి విజయలక్ష్మి (హైదరాబాద్)
7098 : ఎన్. నరసరాజు (హైదరాబాద్)
7110 : బి. నాగరాజారావు (చెన్నయ్)
7113 : సిహెచ్. ధవేజి (మార్మ గోవా)
7127 : వాసా ప్రభావతి (హైదరాబాద్) ✪

# 'రచన' రజతోత్సవం సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత 'రచన' సంచికలు చూసి నొచ్చుకుని, 'ఎందుకండీ ఇలా పడేశారు?' అనడిగేరు.

'సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను' అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

'వాటి ఖరీదు అంత కాదండీ' అంటే, 'పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!' అని రిటార్ట్ ఇచ్చేరు.

'అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన 'బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు' అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను' అని అనడంతో, ఆయన, 'భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!' అన్నారు.

'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ హైదరాబాద్' సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత 'రచన' సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 12 (సాదా + ప్రత్యేక) సంచికలు రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2017 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ 'రచన' చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి 'రచన' తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని 'వేలు' పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన పక్షం రోజులలో 12 సంచికలూ రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి మనుగడలో లేదు.
మల్టీ-సిటీ చెక్/డిడి టు బి డ్రాన్ ఇన ఫేవర్ ఆఫ్ 'ఎమ్/ఎస్. రచన'
పేయబుల్ ఎట్ హైదరాబాద్ అండ్ సెంట్ టు :
1-9-286/2/పి, విద్యానగర్, హైదరాబాద్ - 500 044




1960–61 ప్రాంతాల్లో *'ఆంధ్రసచిత్ర వారపత్రిక'*లో *'ఎప్పుడూ ఇంతే!'* శీర్షికన ప్రతీ వారం ఒక కార్టూన్ వచ్చేది. అప్పుడా కార్టూన్లు బ్రహ్మాండంగా పేలేయి. *'శతకార్టూనోత్సవం'* సందర్భంగా ఏకంగా కవర్ పేజీ మీదనే ఈ శీర్షిక కార్టూన్ దర్శన మిచ్చింది. అ రోజుల్లో బాపుగారు ఏడ్ ఏజెన్సీలో పనిచేస్తున్న కారణంగా తమ్ముడు *'శంకర్'* పేరిట వీటిని వేస్తుండేవారు. ఆ కాలంలోనే *'ఆంధ్రప్రభ వారపత్రిక'*లో బొమ్మలకు కూడా *'శంకర్'* అనే సంతకం పెట్టేవారు.



# శృంగారనాయికలు

అష్టవిధనాయికల వర్గీకరణ మొట్టమొదట భరతముని (2వ శతాబ్దం–బిసి నుండి 2వ శతాబ్దం–ఎడి) సంస్కృతంలో రచించిన 'నాట్యశాస్త్రం'లో పేర్కొనబడినది. ఈ వర్గీకరణ వివరాలు తర్వాత రచనలైన 'దశరూపకం' (10వ శతాబ్దం), 'సాహిత్య దర్పణం' (14వ శతాబ్దం) మరియు ఇతర కామశాస్త్ర గ్రంథాలలో తెలిపాయి. కేశవదాసు హిందీలో రచించిన 'రసికప్రియ' (16వ శతాబ్దం) కూడా అష్టనాయికలను విశదీకరించిరి.

అష్టవిధనాయికలు భారతీయ చిత్రకళ, సాహిత్యం, శిల్పకళ మరియు శాస్త్రీయ నృత్య సాంప్రదాయాలలో తెలుపబడ్డాయి. మధ్యయుగపు చిత్రకళాఖండాలైన 'రాగమాల' చిత్రాలు అష్టవిధనాయికలను ప్రముఖంగా చిత్రించాయి.

భారతీయ సాహిత్యంలో జయదేవుడు 12వ శతాబ్దంలో రచించిన 'గీతగోవిదం'లోను మరియు వైష్ణవి కవి 'వనమాలి' రచనలలో రాధ వివిధ నాయికల భూమిక పోషించ, నాయకుడిగా శ్రీ కృష్ణుడు కీర్తించబడ్డాడు.

## 5. ఖండిత

*ఖండిత : 'ప్రియుడు అన్యస్త్రీని పొంది రాగా క్రుంగునది'*
నమ్మించిన ప్రియుడు రాత్రంతా వేరొక స్త్రీతో గడిపి
మరునాడు వచ్చినందుకు విపరీతమైన కోపంతో ఉన్న నాయిక.
ఈమెను ప్రియునిపై తిరగబడుతున్నట్లుగా చిత్రీకరిస్తారు.



### 5. ఖండిత

విన్న వే యిన్నాళ్లు, కన్ను లారగ చూసి
నాను, నే డెంతొ ఆనంద మాయె;
ఆ చందనాంకము, లా తమ్ములపు ముద్ర
లే లేమవో చెప్పలేరు తామె;
వేయికి పైనాయె ప్రియురాంద్రు, రేయికో
మూడె యామము లాయె – మోహయాత్ర
నేదొ ఈ దారి నూరేగు చుబుసుపోక
వేంచేసినార లీ వేగుబోక;

వలదు విడియగ నిట మానవతులెగాని
వలపు బిచ్చ మాశించెడు వారు లేరు;
పిలుచుచున్నవి వేరె కౌగిళులు, వెడలు
మనుచు తెగనాడు ఖండిత యైన రాధ

– దేవులపల్లి కృష్ణశాస్త్రి

# శృంగారనాయికలు

**శృం**గారంలో నాయకీ నాయకులను, వాళ్ల వాళ్ల లక్షణాలనుబట్టి పండితులు కొన్ని రకాలుగా విభజించారు.

ఈ సిద్ధాంతీకరణంలో శృంగార నాయకులు – 'అనుకూలుడు, దక్షిణుడు, ధృష్టుడు, శఠుడు' అని నాలుగు రకాలు మాత్రమే!

శృంగార నాయికలు మాత్రం 'అభిసారిక, వియోగిని, వాసకసజ్జిక, విప్రలబ్ధ, ఖండిత, ప్రోషితభర్తృక, కలహాంతరిత, స్వాధీనపతిక' అని ఎనిమిది రకాలు!!!

1967లో ఈ శృంగార నాయికల్ని శ్రీ పఠాభి కవిత్వీకరించగా, శ్రీ బాపు చిత్రరచన చేశారు – 'సుధ' మాస పత్రిక ముఖచిత్రాల కోసం.

## 5. ఖండిత

*'నాయకుడు రాత్రి మరియొక దాని దగ్గరకు పోయి, ఆ చిన్నెలలో రాగా, చూచి కోపించునది'*

పఠాభి

అన్యాంగన సంభోగము
సల్పగ, కుంకుమ రాగము
వక్షమ్మున వ్యాపింపగ
నుదుట లాక్ష దీపింపగ
  ప్రియుడురాగ నుదయమ్మున
సాధారణమగు వీక్షణ
ముల జూచును. తన తీక్షణ
  రుషనంచి కృదయమ్మున
పరాయి పురుషుండిత
దన్నటుల, ఖండిత
ముడుతపడని తన పక్కను
చిదరని కస్తురి చుక్కని
విడిపోవని తన వేణిని
మాయనట్టి పారాణిని
  రాలిపడని గంధమ్మును
నలగని మల్లీమాలను
వదలనట్టి వస్త్రాలను
  వ్యర్థమయిన అందమ్మును
తలచి, అశ్రుతలోచన
సలుపు, కరుణలోచన



కంఠాశ్లేష సుఖాలను
కలుగనట్టి తన కరాలను
గాంతుని చిక్కని హత్తుల
అదుమబడని చనుగుత్తుల
  అతడు కనని వదనమ్మును
బూడిదయందు పోసిన
పన్నీరటు, వనిగాసిన
  జ్యోత్స్నటు చక్కదనమ్మును
తలచి, దుఃఖసించిత
మనస్క, ప్రియవంచిత
"ఇపుడు వల్లభుడు వచ్చుట –
ద్విగుణీకృతముగ రెచ్చుట
తప్పు మదీయ వియోగము,–
అత్యంత నిరుపయోగము
  మన్మనోహరుని రూపము
మరణమ్ము తా దరించుక
రాకూడదు! నాకించుక
  లేకుండు విరహతాపము"
అని భ్రమించు ఖండిత
మన్మధ శరదండిత

సుధ సచిత్రమాస పత్రిక
నవంబర్, 1967

## 'కౌముది - రచన'

## కథల పోటీ - 2017 ఫలితాలు

ప్రత్యేక బహుమతి **(ఐదు వేల రూపాయిలు)** పొందిన కథ

**అమ్మకో ఉత్తరం - గంటి భానుమతి**

**బహుమతి (ఒక్కొక్కటి 1500 రూపాయిలు) పొందిన కథలు**

1. జరగాల్సింది జరిగితీరాల్సిందే! – కాశీభట్ల శశికాంత్ (హైదరాబాదు)
2. భాస్కర్‌కి ఒక ఉత్తరం – పొత్తూరి విజయలక్ష్మి(హైదరాబాదు)
3. వెలి – జొన్నలగడ్డ రామలక్ష్మి (హైదరాబాదు)
4. నాన్న కూడా అమ్మే! – శారద కాశీవఝుల(అమెరికా)
5. పుత్రేషణ అనే తల్లి తాపత్రయం – డి.విద్యేశ్వరి (హైదరాబాదు)
6. స్వల్పజ్ఞుడు – తాడికొండ కె. శివకుమారశర్మ (అమెరికా)
7. అదిగదిగో గగనసీమ – ఎన్నెల (కెనడా)
8. అపురూపం – డా.లక్ష్మీరాఘవ (కురబలకోట)
9. ది అంగుళీయకం – డా.జి.సురేష్‌బాబు(హైదరాబాదు)
10. విజయం – దర్భా లక్ష్మీ అన్నపూర్ణ (బెంగుళూరు)
11. భోక్త – అనామకుడు (హైదరాబాదు)
12. భిన్నధృవాలు – బులుసు సరోజినీదేవి (విశాఖపట్నం)
13. ఊట – డా.వాసాల వరప్రసాద్ (కరీంనగర్)
14. నల్లని మెరుపు – కె.ఎస్.ఎమ్. ఫణీంద్ర (అమెరికా)
15. హితుడా? వ్యామోహితుడా? – మోచర్ల అనంత పద్మనాభరావు (హైదరాబాదు)
16. పరిష్కారం – సి.యమున (హైదరాబాదు)
17. శిశుపాలిక – తుమ్మూరి రాంమోహన్‌రావు (హై'బాదు)
18. ఒక నాన్నకి ఒక అమ్మ బహుమతి – పిడపర్తి భారతి (హైదరాబాదు)
19. నిచ్చెన మెట్లు – ఎలక్ట్రాన్ (హనమకొండ)
20. ఉభయకుశలోపరి – ఇంద్రగంటి శ్రీనివాసశాస్త్రి (న్యూ ఢిల్లీ)

**సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలు**

1. అంతర్మథనం – మొలుగు కమలాకాంత్ (విజయవాడ)
2. ఐస్ బాక్స్ బతుకు – అనురాధ (సుజల గంటి)
3. ద్వితీయ వలయం – కొండపల్లి రామారావు (ఖమ్మం)
4. అంతర్మథనం – తాళ్ళూరి చంద్రశేఖర్ (హైదరాబాదు)
5. ఉపకారికి అపకారము –అగస్త్యప్రగడ హేమంత(హై'బాదు)
6. పురస్కారం – సింహప్రసాద్ (హైదరాబాదు)
7. భూమి పొమ్మంటోంది – తాటిపాముల మృత్యుంజయుడు (అమెరికా)
8. అవయవాలు మొలిచిన మనిషి–ఎమ్వీ.రామిరెడ్డి(హై'బాదు)
9. చిగురించిన జ్ఞాపకం – మణి వడ్లమాని (హైదరాబాదు)
10. మార్గదర్శి – మంథా భానుమతి (హైదరాబాదు)
11. పాత్ర నిండుగా నది – గరిమెళ్ళ నారాయణ (అమెరికా)
12. నిన్నా – నేడు – సుభద్ర వేదుల (బెంగుళూరు)
13. ఏడడుగులు – స్వాతీ శ్రీపాద (హైదరాబాదు)
14. బాధ్యత – మనస్విని (అమెరికా)
15. పెళ్ళి రాత్రికనగా... – చెళ్ళపిళ్ళ సూర్యలక్ష్మి (హుబ్బళ్ళి)
16. ఒక్కరోజు – వసుంధర (హైదరాబాదు)
17. నెక్స్ట్ – యమున చింతపల్లి (హైదరాబాదు)
18. మానస సాగర మథనం – యండమూరి సత్య కమలేంద్రనాథ్ (కాకినాడ)
19. క్షమించు నాన్నా –ఉమామహేష్ ఆచాళ్ళ (విశాఖపట్నం)
20. ఆత్మఘోష – తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం (అమెరికా)
21. పునాది – సమ్మెట విజయ (సికింద్రాబాదు)
22. దిద్దుకున్న తప్పు – అగస్త్య ప్రగడ హేమంత (హై'బాదు)
23. ఎడం – ఛాయామల్లిక్ (విశాఖపట్నం)
24. అమ్మకాని(కో)అమ్మ – విరించి (కాకినాడ)
25. మనసున మనసై – యలమర్తి అనూరాధ (తణుకు)
26. పాదరసం – పి.వి. శేషారత్నం (విజయవాడ)

విజేతలకు అభినందనలు!
పోటీలో పాల్గొన్న సాహితీమిత్రులకు కృతజ్ఞతలు!
ఈ కథలు కౌముది(వెబ్ మాసపత్రిక)లో వరుసగానూ, 'రచన'లో వీలునిబట్టీ ప్రచురించబడతాయి. అందు గురించిన ప్రత్యేక ప్రకటన త్వరలో వెలువడుతుంది. కథల ప్రచురణ గురించి ఎలాంటి వత్తిడీ తేవద్దని కథకులను కోరుతున్నాము. అలా జరిగిన పక్షంలో ఆ కథల ప్రచురణ నిలిపివేయబడే అవకాశం మెండుగా ఉంటుందని మనవి!

స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యడ్లపాటివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు - 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు - 500 020






ఈ సంపుటి ప్రచురణ గురించీ, రచనాభిమానులైన పాఠకులను పరోక్ష భాగస్వాములను చేయాలన్న సంకల్పం గురించీ ప్రకటించినప్పుడు ఆలోచన కేవలం 400 పేజీలలో పాతికేళ్ల 'రచన'ను అత్యంత క్లుప్తంగా గుదిగ్రుచ్చాలని. కానీ పని మొదలు పెట్టిన తర్వాతగానీ తెలిసిరాలేదు – అది ఏనుగును అగ్గిపెట్టెలో ఇమడ్చాలన్నంత అసాధ్య ప్రయత్నమని.

ఎలా, ఏమిటీ తరణోపాయం అని వ్యాకుల పడుతుండగా ఈ బృహత్ ప్రయత్నంలో పరోక్ష భాగస్వామ్యం తీసుకుంటూ రచనాభిమానులు 'ఇదిగో మేమున్నా' మంటూ అనూహ్యంగా స్పందించేరు.

ఆ కారణంగా 'అత్యంత క్లుప్తత' వల్ల అనేకానేక మంచి రచనలను ప్రక్కన పెట్టేయాల్సిన పరిస్థితి నుంచి ఆనందోత్సాహాలతో బయట పడడం జరిగింది. అప్పటిదాకా చేసిన పనిని ప్రక్కన పెట్టి '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*'ని సమగ్రంగా, సవివరంగా తయారించడానికి సరికొత్త ప్రణాళికను రచించడం జరిగింది. అలా ముందుకు సాగిపోతున్న కారణంగా విడుదలలో జాప్యం అనివార్యమైనా నిండుమనసుతో, 'ఏం పర్లేదు... మీ తృప్తి మేరకు తయారు చేయడానికి కావలసినంత సమయం తీసుకోండి... మీ నుంచి వచ్చే ఫలితం మీద మాకు ఎంతో నమ్మకముంది' అన్న చందాన చెప్పిన రచనాభిమానులకు వందనాలు! అందరి నమ్మకాన్నీ నిలబెట్టే విధంగా '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*'ని సమగ్రంగా తయారుచేసే పనిలో తలమునకలైఉన్నామని మనవి!

'*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*' నాలుగు భాగాలుగా, దాదాపు 1200 పైచిలుకు పేజీలతో, 1/4 డెమి సైజులో, మంచి కాగితం మీద, వెలువరించడానికి సమాయత్తమవడం జరిగింది. బరువు దాదాపు **5** కేజీలు!

ఈ '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*'ని ప్రచురణలో భాగస్వామ్యం పొందిన వారికి మాత్రమే పరిమితం చెయ్యాలని కూడా అనుకుంటున్న విషయం సర్వవిదితం! ఇప్పటికీ రోజూ అభ్యర్థనలు అందుతూనే ఉన్నాయి. ప్రతీ పనికీ ఒక ముగింపు ఉంటుంది గదా! అందుకే ఈ పథకం శ్రీ హేవిళంబి ఉగాది నాటికి పూర్తయినట్లు గమనించగలరు.

అయినా ఇక మీదట '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*' కావాలనుకునేవారికి చిన్న వెసులుబాటు...

ప్రచురణలో భాగస్వామ్యం స్వీకరించిన వారి సంఖ్య నూటికి 8 అయినా, 98 అయినా సౌలభ్యం కోసం 100 కాపీలు ముద్రించడం జరుగుతుంది. ఆ కారణంగా ముద్రించే చివరి 100 కాపీలలో మరో 92గానీ 2గానీ కాపీల లభ్యత ఉంటుంది.

**ఈ ప్రతులకు కనీస మద్దతు ధర రు. 3,500/-** (కొరియర్ ఖర్చులతో కలిపి)**గా నిర్ణయించడం జరిగింది.**

**ఈ ప్రతులకు విదేశీ రచనాభిమానులకు కనీస మద్దతు ధర రు. 9,500/-** (కొరియర్ ఖర్చులతో కలిపి).

ఇంతకు ముందే భాగస్వాములైన విదేశీ చందాదారులు తామున్న చోటనే ఈ సంపుటి అందుకోవాలనుకుంటే వెంటనే సంప్రదించగలరు. లేదంటే ఇదివరలో తెలియబర్చిన వారి ఇండియా చిరునామాకు పంపగలము.

ఈమేరకు '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*'ని స్వంతం చేసుకోదల్చుకున్న వారు ముందుగా ఫోన్‌లో సంప్రదించి, ప్రతుల లభ్యత నిర్ధారించుకొని మాత్రమే సొమ్ము పంపగలరు.

విదేశీ చందాదారులు సొమ్మును కేవలం ఇక్కడి బ్యాంకు చెక్కు ద్వారానే పంపవలసి ఉంటుంది.

పూర్తి చిరునామా, ఫోన్ నెం., ఇ-మెయిల్ ఐడి తప్పనిసరిగా ఇవ్వాలి.

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' విడుదల తేదీ ప్రకటన కొరకు వేచి చూడగలరు.